తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

27 ఆగస్టు 2025

సంపుటి : 8

సంచిక : 3

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# స్థానిక ఎన్నికలపై కసరత్తు

- ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్
- 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

**హైదరాబాద్, తరంగాలు**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని -మిగతా 2 లో





## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

- నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు
- సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ

**వాషింగ్టన్,**

భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము -మిగతా 2 లో

# రాహుల్ యాత్రకు రేవంత్ సపోర్ట్


ఓటర్ అధికార యాత్రలో తెలంగాణ టీమ్

- బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర
- బీహార్ లోని సుపాల్ లో భారీ ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్, డీప్యూటి భట్టి, మంత్రులు

**పాట్నా, తరంగాలు**

బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న ఓట్ -మిగతా 2 లో







## గవర్నర్లకు విచక్షణాధికారం

- ఆర్థిక బిల్లులను కూడా అడ్డుకోవచ్చు
- ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

**న్యూఢిల్లీ,**

గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా -మిగతా 2 లో

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ



**గాంధీనగర్,తరంగాలు**

భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ -మిగతా 2 లో

## గల్లీకా...గణేష్

- భాగ్యనగరంలో ఉత్సవాలకు ప్రత్యేకత
- ఖైరతాబాద్ గణపతికి పెరుగుతున్న ఆదరణ
- వేలంలో బాలాపూర్ లడ్డూ ప్రత్యేకం

**హైదరాబాద్,**

గణేశ్ ఉత్సవాల పేరెత్తగానే మహారాష్ట్ర తరవాత హైదరాబాదే గుర్తుకు వస్తుంది. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలకు అంతటి ఘనత ఉంది. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకునేందుకు ఏటా లక్షల్లో జనం తరలి వస్తారు. ఇక్కడ ఏటా ఓ రకమైన వినాయకుడి ప్రతిమను తయారు చేస్తున్నారు. మట్టి గణపతికి ప్రాధాన్యం పెరిగింది. బాలాపూర్ లడ్డూ వేలానికి ప్రతీక.ఇలా అనేక ప్రత్యేకతలు వినాయక ఉత్సవాల్లో ఉన్నాయి. నిమజ్జనం కూడా జంటనగరాల్లో బహుళ ప్రాచుర్యం పొందింది. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లూ వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం -మిగతా 2 లో



## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల

ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు



- ఓట్ చోరీ అంటు ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బీజేపీ 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

**కరీంనగర్, తరంగాలు**

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. -మిగతా 2 లో



## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

**హైదరాబాద్, తరంగాలు**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో -మిగతా 2 లో

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు..

రైతన్నల కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలి

**హైదరాబాద్, తరంగాలు**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం కలిసి వచ్చి, రైతన్నల కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లి విరిసేలా దీవించాలని గణేశుడిని ప్రార్థించారు గులాబీ బాస్. -మిగతా 2 లో



## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

(మొదటి తరువాయి)



(మొదటి తరువాయి)

12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్‌ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

## రాహుల్ యాత్రకు రేవంత్ సపోర్ట్

(మొదటి తరువాయి)

అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

## గవర్నర్లకు విచక్షణాధికారం

(మొదటి తరువాయి)



ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి తరువాయి)




కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

(మొదటి తరువాయి)

జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

(మొదటి తరువాయి)

గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# గల్లీకా...గణేష్

(మొదటి తరువాయి)

వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో. రాజా బహద్దుర్ వేంకటరామారెడ్డి హైదరాబాద్ కొత్వాల్‌గా బాధ్యతలు నిర్వర్తి స్తున్న సమయంలో గణపతి శోభాయాత్రలో చిన్నపాటి సమస్య తలెత్తింది. ఆ సమయంలో ఒక ఉన్నత పోలీసు అధికారిగా ఆయన అనుసరించిన వ్యూహం నేటి పోలీసులకూ ఆదర్శనీయం. గణపతి నిమజ్జనం సమయంలో కొందరు పోలీసులే భక్తులతో గొడవపెట్టు కున్నారు. దాంతో, ఊరేగింపు నడిరోడ్డుపై నిలిచింది. భక్తులు వినాయకుడి శోభాయాత్ర పల్లకిని నడిరోడ్డుపై దింపేశారు. ఆ సంగతి తెలిసి హుటాహుటిన సంఘట నా స్థలానికి చేరుకున్న కొత్వాల్, సమస్యకు కారణమైన పోలీసు జవానులను మందలించారు. అయినా భక్తులు వాదులాట ఆపలేదు. దాంతో వేంకటరామారెడ్డి స్వయంగా వినాయకుని ఊరేగింపు పల్లకిని భుజానికెత్తుకోబోయారు. అప్పుడుగానీ పరిస్థితి సద్దుమణగలేదు. నిమజ్జనం ప్రశాంతంగా సాగింది. ఆ సంఘటన తాలూకూ విషయాలు కొత్వాల్ వేంకటరామారెడ్డి జీవిత చరిత్ర ద్వారా తెలుస్తాయి. నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహం వద్ద ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభ మయ్యాయి. కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వస్తారు. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించేవారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల

(మొదటి తరువాయి)

మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు..

(మొదటి తరువాయి)

అన్ని విఘ్నాలను తొలగించి ప్రజలకు శుభాలను చేకూర్చే ఆదిదేవునిగా విఘ్నేశ్వరుడు హిందూ మత సంప్రదాయంలో ప్రత్యేక పూజలు అందుకుంటారని కేసీఆర్ అన్నారు.దేశ ప్రజల సామాజిక జీవన విధానంలో గణనాథుని నవరాత్రి వేడుకలు పల్లె నుండి పట్టణం దాకా ప్రజల సాంస్కృతిక ఐక్యతను పెంచుతాయని కేసీఆర్ వెల్లడించారు. వినాయక చవితి పర్వదినం నుండి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, ప్రజల్లో మతసామరస్యం, దైవభక్తి, సమష్టి తత్వం మరింతగా బలపడాలని కేసీఆర్ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం కలిసి వచ్చి, రైతన్నల కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లి విరిసేలా దీవించాలని గణనాథుని కేసీఆర్ ప్రార్థించారు.

# రైతు సమస్యలు విస్మరించి రాజకీయ యాత్రలా..

## కాంగ్రెస్ పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట ఆగస్టు 26 తరంగాలు:** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన యూరియా సమస్యను పక్కదారి పట్టించి సమస్య లేనట్లుగా సృష్టికరించి రాజకీయ యాత్రలు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు సిగ్గుచేటని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం పెద్ది విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా కుంభకోణానికి పాల్పడుతోందన్నారు. మార్కెట్ ధర కంటే అధిక ధరకు నానో యూరియాను అమ్ముతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా దోచుకుంటుందని యూరియా అడిగిన రైతులపై కాంగ్రెస్ నాయకులు పిడుగులతో దండయాత్ర చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసము చెప్పాలన్నారు. రాష్ట్రంలోని రైతులకు గడిచిన రవి సీజన్ కు సంబంధించి ప్రభుత్వం ఇవ్వాల్సిన బోనస్ 1267 కోట్ల రూపాయలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 262 కోట్ల రూపాయల బోనస్ ఎగవేసి భోగస్ యాత్రలు చేయడం కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే కాంగ్రెస్ పార్టీ హంగు ఆర్భాటాలతో విజయాత్రలు చేయడం దురదృష్టకరమన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల లో భాగంగా 2లక్షల రుణమాఫీ కౌలు రైతులకు రైతు కూలీలకు ఇచ్చిన హామీలపైన ఎగబెట్టిన రైతు భరోసా పైన ఎందుకు ప్రస్తావించడం లేదని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వం పేరుతో చేసిన పనులతో యాత్ర చేయడానికి భయం ఎందుకని స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ రాజకీయ యాత్రలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని విమర్శించారు. యూరియా కొరత పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి మోడీని ఎందుకు నిలదీయడం లేదని వారి ఇద్దరి మధ్య ఉన్న ఆంతర్యం ఏంటో ప్రజలకు వివరించాలన్నారు. యూరియా కొరత పైన కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య ఉన్న లాలూచీ ఒప్పందం ఏంటని ప్రశ్నించారు. 52 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా రైతుల కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను ప్రధానమంత్రిని కనీసం పత్రిక సమావేశం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు యూరియా జాతీయ సమస్య అయితే పార్లమెంటులో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదన్నారు యూరియా కోసం క్యూ లైన్ లలో నిలబడిన రైతులను అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రులు బిజెపి పార్టీని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. క్యూ లైన్ లలో నిలబడే వేలాదిమంది రైతులు నిజంగా బి.ఆర్.ఎస్ పార్టీ రైతులే అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీకి డిపాజిట్లు కూడా రావు అన్నారు. రైతులకు, రైతు కూలీలకు కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఎగవేసి కాంగ్రెస్ పార్టీ బోగస్ యాత్రలు చేస్తుందని మండిపడ్డారు. యూరియా కొరత కాంగ్రెస్ పార్టీ సృష్టించిన కృత్రిమ కొరత మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కోసం క్యూ లైన్ లలో ఎందుకు నిలబడటం లేదు వారికి యూరియాతో పని లేకుండానే పంటలు పండిస్తున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా చేపట్టి పూర్తి చేయలేదని ఒక్క ఎకరానికి కూడా అదనంగా సాగునీరు అందివ్వలేని అసమర్ధ కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి యాత్రలు చేసే అర్హత లేదన్నారు. ఎన్నికల సమయంలో 420 హామీలు, ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

# శ్రీ వివేకవర్ధిని స్కూల్లో మదర్ తెరిసా జన్మదిన వేడుకలు..



**కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి ఆగస్టు. 26, తరంగాలు:** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో మంగళవారం మదర్ తెరిసా జన్మదినాన్ని పురస్కరించుకొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా ప్రపంచానికి త్యాగం, సేవ, కరుణకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు వైద్యరంగంలో ఎంతో సేవ చేశారని పేదలు, అనాథలు, నిరాధారుల సేవలో ఆమె చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, విద్యార్థులు మదర్ తెరిసా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరు సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో పలువురి చేరిక



**ఖానాపురం ఆగస్టు 26 తరంగాలు :** ఖానాపురం మండలం కొడ్తిమాటు తండాకి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు భూక్యా రాజేందర్ ,భూక్యా చరణ్,భూక్యా వంశీ,భూక్యా రాహుల్,గుగులోత్ ప్రశాంత్,భూక్యా నవీన్,గుగులోత్ తరుణ్ బూత్ అధ్యక్షులు గుగులోత్ సతీష్,గుగులోత్ వెంకన్న ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమన్నారు. పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొడియాల యాకస్వామి,మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్,బానోత్ అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారుక

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణి





**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,ఆగస్టు. 26,తరంగాలు:** మంగళవారం పి ఏ సి ఎస్ కేసముద్రం సొసైటీక కేసముద్రం పాయింట్ కు 222 బస్తాలు,యూరియా వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ,ప్రాథమిక సంఘం ఆధ్వర్యంలోకేసముద్రం,మహమూద్ పట్నం,కోరుకొండపల్లి,కేసముద్రం ,మరియు పరిసర గ్రామ రైతులకు పట్టాదార్ పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్కపంపిణి కార్యక్రమానికి మహబూబాబాద్ డివిజన్ సహాయ సంచాలకులు, ఏ. శ్రీనివాసరావు , డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, తనిఖీ చేసి, పరిశీలించి, రైతులకు పలు సలహాలు, సూచనలు చేయడంజరిగింది. అనంతరంవారు మాట్లాడుతూ నానో యూరియా వివిధ పంటలలో పై పాటుగా పిచికారీ చేయడం అలవాటు చేసుకోవాలని,ఇది కూడా గుళికల యూరియా లాగ పని చేస్తుందని, యూరియా కోసం ఎవరుఅధైర్యపడకూడదనీ,మండలానికి విడతల వారీగా యూరియా వస్తుందని సూచించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య వ్యవసాయశాఖఅధికారులు, బి. వెంకన్న,కేసముద్రం స్టేషన్ హౌస్ ఆఫీసర్, మురళీధర్ రాజ్, కరుణాకర్, ఆయా క్లస్టర్ ల వ్యవసాయ విస్తరణ అధికారులు,పి ఏ సి ఎస్ సీఈఓ లు,పోలీస్ శాఖ సిబ్బంది,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణపతులను ప్రతిష్టించాలి

**- విస్డం విద్యార్థులు**





**పర్వతగిరి,తరంగాలు(ఆగస్టు 26 ):** మండల కేంద్రములోని విస్డం పాఠశాలలో ముందస్తు వినాయక చతుర్థి వేడుకలను విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య వేడుకగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు 80 మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహనకు, సృజనాత్మకతను పెంపొందించుటకు మరియు సహపాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం కొరకు విద్యార్థుల చేత గణపతి మట్టి విగ్రహాలను తయారు చేపించామని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మట్టి విగ్రహాల యొక్క ప్రాముఖ్యతను తెలిపి, పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాలను ఉపయోగించేలా చేయాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కాలుష్యం పెరిగి, హాని కలుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**కరీంనగర్ జోన్ ఈడి సోలమన్**



**నర్సంపేట, ఆగస్టు 26, తరంగాలు:** ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చాలని ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడి సోలమన్ సూచించారు. మంగళవారం నర్సంపేట ఆర్టీసీ డిపోను కరీంనగర్ జోన్ ఈడి సోలమన్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, కొత్త రూట్ లకు బస్సుల ఏర్పాటు మరియు వస్తున్న ఆదాయంపై డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన టీం ట్వంటీ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. రవాణా వ్యవస్థలో అతిపెద్ద సంస్థ అయిన ఆర్టీసీ నిత్యం వేలాదిమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతుందని తెలిపారు. డ్రైవర్ గా విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ రీజియన్ గా వరంగల్ ను నిలిపేందుకు తోడ్పాటు అందించాలన్నారు. డిపో ఆవరణంలో సోలమన్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు రాజశేఖర్ రంజిత్, సూపర్వైజర్లు, సెక్యూరిటీ హెడ్ తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రోబెల్ మోడల్ హైస్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు



**గణపురం, ఆగస్టు 26 తరంగాలు:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని ప్రోబెల్ మోడల్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల మట్టి వినాయకులను తయారుచేసి పాఠశాల ఆవరణలో డప్పు చప్పుళ్ళు మరియు కోలాటాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ మట్టి వినాయకులు తయారు చేయడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని పిల్లలకు తెలిపారు. అదేవిధంగా మట్టి వినాయకులు మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, రంగురంగుల ప్లాస్టర్ అఫ్ పారిస్ వినాయకులతో పర్యావరణం కలుషితం అయ్యే అవకాశం ఉంది కావున వాతావరణాన్ని కలుషితం చేయకుండా కాపాడుకోవడం మనందరి భాధ్యత అని తెలిపారు. అదేవిధంగా పాఠశాల డైరెక్టర్ ఎల్.యాదగిరి మాట్లాడుతూ వినాయకుని పుట్టినరోజు అయిన భాద్రపద మాస శుక్ల పక్ష చతుర్థి నాడు వినాయకుడు, లోక గణనాయకుని, వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకుంటారు అని చెప్పారు. అలాగే వినాయక చవితి నాడు 21 రకాల పత్రాలతో పూజ నిర్వహించడం విశేషం ఈరోజు ప్రతి తెలుగు ఇంటి ఆవరణలో ఉండ్రాళ్ళు వెంకన్న అడుగులు వేసుకోవడం ఆనవాయితీ అని ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండ్ పి శివ శంకర్ డైరెక్టర్ జగన్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా వాటర్ బాటిల్ల పంపిణీ



**మహబూబాబాద్,ప్రతినిధి, ఆగస్టు. 26,తరంగాలు:** మంగళవారం తన పుట్టినరోజు వేడుకలను,కరీమాబాదులోని బొంబాయి రైస్ మిల్లు కాశీకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నారాయణపురం క్రిషిక్ క్రాంతి తన ఆరవ పుట్టినరోజు వేడుకలను పిల్లల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలో చదువుతున్న 200 మంది పిల్లలకు వాటర్ బాటిల్స్ ను అందించారు. ప్రతి ఏటా తమ కుమారుని పుట్టినరోజు వేడుకలు ఏదో ఒక విధంగా జరుగుతాయని మొక్కలు నాటడం,పేదలకు దుస్తులు,ఆహారం,పంపిణీ తదితర సమాజానికి ఉపయోగపడే విధంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అని కుమారుడి తల్లి చైతన్య క్రాంతి తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలను సమాజానికి ఉపయోగపడే విధంగా హరితహారం,పేద పిల్లలకు నోట్బుక్స్ పంపిణీ, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ ఇలా తదితర సామాజిక అంశాల ద్వారా వేడుకలు జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్,విద్యా కమిటీ చైర్మన్ పిట్టల తారలక్ష్మిఉపాధ్యాయునిఉపాధ్యాయులు క్రిషిక్ క్రాంతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అలరించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళా

**ఉపాధ్యాయులు రోల్ మోడల్గా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్, ఆగస్టు.26, తరంగాలు:** ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైందని, వారంతా విద్యార్థులకు, సమాజానికి రోల్ మోడల్గా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ టి ఎల్ ఎం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి, జిల్లాలోని వివిధ పాటశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ టి ఎల్ ఎం పరిశీలించారు. ఈ టి ఎల్ ఎం మేళా లో 18 మండలాల నుండి తెలుగు ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ లో దాదాపు 180 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఎగ్జిబిట్లను పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవడానికి సహాయపడేలా ఉపాధ్యాయులు రూపొందించిన ఈ మెటీరియల్ను పాఠశాలలో బోధన నాణ్యతను, ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న ఎగ్జిబిట్లలో ఉత్తమమైన 8 టిఎల్ఎం లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది.అనంతరం పాటశాలలోని చుట్టూ పరిసరాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు చదవాలన్నారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి డా.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ ఎం ఓ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## క్షయ రహిత సమాజానికై కృషి జిల్లా వైద్యధికారి డా. రవి రాథోడ్



**మహబూబాబాద్, ఆగస్టు.26, తరంగాలు:** మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘ వారి సహకారం తో ప్రధానమంత్రి టీబి ముక్త్ భరత్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ పాల్గొని విశ్రాంత ఉద్యోగులతో కలిసి క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు అందించి క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. క్రమం తప్పని మందులతో పాటుగా పోషకాహారం తీసుకుంటే టీబి వ్యాధిని జయించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక, క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్,టి జి జి ఆర్ ఏ అధ్యక్షులు మైస నాగయ్య కార్యదర్శి వి సోమయ్య సభ్యులు వెంకటయ్య, జనార్ధన్, ఐ వి రమణయ్య, నారాయణ, టి అరుణ కుమారి, ఆర్ వెంకట్ రెడ్డి, రత్నమాచారి, ప్రవీణ్ కుమార్, యాదగిరి మరియు జనార్ధన్ క్షయ వ్యాధి సిబ్బంది మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్ 2025 కోసం ఎంఈఓ ల ద్వారా ప్రతిపాదనలు ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి**



**మహబూబాబాద్, ఆగస్ట్.26, తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక నిమిత్తం ఆసక్తి గల ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ, కె.జి.బి.వి మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ప్రతి పాదనలు మండల విద్యాశాఖాధికారి ద్వారా కోరబడుచున్నవని మరియు అట్టి ప్రతి పాదనలు తగిన డాకుమెంట్స్ తో తేది:29.08.2025 సాయంత్రం 4.00 ల లోపు (02) ప్రతులు సమర్పించవలెనని మండల విద్యాశాఖాధి కారిప్రతిపాదనలతో పాటు వారిపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు పెండింగ్ లో లేవని, ఎలాంటి పెండింగ్ కోర్ట్ కేసులు లేవని ధృవీకరించి జిల్లా విద్యాశాఖాకార్యాలయం లో సమర్పించగలరని జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతాంగానికి యూరియా ఎరువులు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్**



**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు.26, తరంగాలు:** రైతాంగానికి యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం తాహసిల్దార్ కు రైతు సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేసముద్రం,ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కొట్టం అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన రోజునుండి ఈరోజు వరకు పంటలకు అవసరమే యూరియా దొరకక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం మాకేం సంబంధం లేనట్టుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోటానికే పరిమితమయ్యారు తప్ప యూరియాను అందించడంలో పరిష్కారం మార్గాన్ని చూపటంలో విఫలమయ్యారే తప్ప రైతాంగానికి చేసేదిఏమీలేదనిఅన్నారు.ఇప్పటికైనాకేంద్ర,రాష్ట్రప్రభుత్వాలుఎరువులు,యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల ఎస్ డి ఎల్ సి నాయకులు బట్టునాగేశ్వరరావు,వాంకుడు హథిరాం,బొమ్మగాని వెంకన్న,నూకల లింగస్వామి,అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐఎఫ్టియు నాయకులు బెజ్జంకి బ్రహ్మాచారి, బండి రాజు,సిహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి**

**-వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణలు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం**

**-టేకులపల్లిలోని మహిళ ప్రాంగణం ను సందర్శించి, టైలరింగ్, కంప్యూటర్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ , -డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రకియ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు 26(తరంగాలు) ఖమ్మం:** మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా,శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు.మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు.మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్,స్పోకెన్ ఇంగ్లీష్,టైపింగ్, ట్యాలీ,అకౌంటింగ్,కంప్యూటర్, డీసీఏ,డీటీపీ,డ్రైవింగ్,బ్యూటీషియన్,మగ్గం వర్క్స్,తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం,డైనింగ్ హాల్ లను పరిశీలించారు.గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు.వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు.వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని,సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు.ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు.ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్ఠంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు.నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవి, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని,కష్టమర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని,ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత,సిబ్బంది సరస్వతి, స్పందన, మల్లిక, విజయ్ కుమార్, సుధీర్,సుకన్య, మౌనిక, లాలయ్య,జయ,శారద,అనిత,దుర్గారావు,శాంతమ్మ,కళ్యాణి తదితరులు ఉన్నారు.

# విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- ఎం.ఈ.ఓ గాయపు లింగారెడ్డి**



**పర్వతగిరి,(తరంగాలు) ఆగస్టు 26 :** స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో మహిళా సమానత్వ దినోత్సవం మరియు మథర్ థెరిస్సా జన్మదినం కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి స్వేరోస్ పర్వతగిరి మండల అధ్యక్షుడు ఎద్దు రాహుల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ వారు ఎం.ఎల్.టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) విద్యార్థులకు ఉచితంగా 80 నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొందరు మహిళా సి.ఆర్.టి లకు సత్కారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మరియు పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ కుమార్ లు మాట్లాడుతూ.. అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. పురుషులతో సమానంగా సమాజంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలనీ మరియు ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదుర్కొంటూ నిలబడి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ చదువు ఒకటే జీవితాన్ని మార్చే ఏకైక ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు, స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, అధికార ప్రతినిధి గారే జయరాజ్, జిల్లా నాయకులు బానోత్ రమేష్, మండల నాయకులు జయపాల్, నవీన్, విజయ్, వినోద్ కుమార్ అల్తాఫ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సావాలకు పటిష్టమైన బందోబస్త్

**చోరీ కేసుల ఛేదనలో పురోగతి**
**త్రిబుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్,మద్యం మత్తులో వాహనాలు నడుపుతే కేసులు నమోదు**
**పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్**






**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు26(తరంగాలు) ఖమ్మం:**
వినాయక నవరాత్రి ఉత్సావాల సందర్భంగా ప్రజా భద్రతతో పాటు ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా అధికారులందరు సమష్టిగా కృషిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు.పోలీస్ కాన్ఫిరెన్స్ హాలో మంగళవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...గణేశ్ విగ్రహాల ప్రతిష్ఠాపన మొదలునిమజ్జనోత్సవం వరకు ఎక్కడ కూడా చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా ఉత్సవాల్లో భక్తులకు,ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలకగకుండా విధిగా మండపాలను సందర్శించి నియమ నిబంధనలు పాటించేలా చూడాలని,అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడానికి సన్నద్ధమై ఉండాలని అన్నారు.విజుబుల్ పోలీసింగ్ కు తగిన ప్రాధాన్యతను ఇవ్వడంతో రాత్రివేళ్లలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై డివిజన్ స్థాయి అధికారులు విధిగా సమీక్షించాలని,ఛార్జ్ షీట్లను సకాలంలో దాఖలు చేయడం అలవారుచుకోవాలని పోలీసు అధికారలకు సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ లో నేరాల రేటు విశ్లేషణ,శిక్ష విధించే రేట్లను పెంచడం వంటి విషయాలపై అధికారులు,సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మహిళలపై, చిన్నారులపై జరిగే నేరాలు,మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.ప్రధాన చోరీ కేసుల దర్యాప్తులో పురోగతి,మహిళలు,పిల్లలపై జరిగిన నేరాలు,వ్యవస్థీకృత నేర ముఠాలు మాదకద్రవ్యాల సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆన్నారు.రహదారుల్లో త్రిబుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్ తో పాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేసి న్యాయస్థానంలో శిక్షలు పడేలా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా&అర్డర్ ప్రసాద్ రావు,ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి,రహేమన్, రఘు, సాంబరాజు, మహేష్,సర్వర్,సత్యనారాయణ పాల్గొన్నారు.

# సాదా బైనామాలపై మంత్రి పొంగులేటి గుడ్ న్యూస్



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు26(తరంగాలు) ఖమ్మం :**
సాదా బైనామాల పరిష్కారం అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డ శుభవార్త చెప్పారు.భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని ప్రకటించారు.సాదాబైనామాలపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం తొలగించిందని మంత్రి చెప్పారు.ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు.సాదా బై నామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందని మంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని,కానీ 2020 ఆర్ ఓ ఆర్ చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు.ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని,దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు.సాదా బైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచినట్లు మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.సాదా బైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేశామన్నారు.గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని చెప్పారు.దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతగా జరిగేలా చర్యలు తీసుకోవాలి..






**-రానున్న రెండు రోజులపాటు వర్షసూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...**
**-పెండింగ్ కేసుల పరిష్కారం పట్ల పోలీస్అధికారులు మరింత చొరువ చూపాలి...**
**-పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకాన్ , ఐపీఎస్.**

**మహబూబాబాద్, ప్రతినిధి,ఆగస్టు. 26,తరంగాలు:**
బుధవారం నుండి ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలను జిల్లా లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపి ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. నేర సమీక్షా లో భాగంగా రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ-గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డి. ఎస్పీ లు తిరుపతి రావు, క్రిష్ణ కిషోర్ , శ్రీనివాస్ , ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డి సి ఆర్ బి సీఐ, సీఐ లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ అర్బీ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కల్వల మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే




**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 26,తరంగాలు:**
కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్, కళాశాలలో ఘనంగా ప్రెస్సెస్ డే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమం ఇంటర్మీడియట్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు, సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ పరిమి నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ చక్కటి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు, అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు డాన్సులు పాటలతో మారుమోగించారు కార్యక్రమంలోఉపాధ్యాయులు. వీరబాబు,యాకయ్య,కృష్ణ,శ్రీదేవి శ్వేత,ప్రవళిక, అరుణ, పార్థసారధి, ఫిజికల్ డైరెక్టర్ లలిత, నర్సయ్య, సోమయ్య ,రమేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంగా వాహనం నడిపి స్కూల్ బస్సు ఢీకొట్టిన లారీ డ్రైవర్ పై కేసు నమోదు

**మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 26, తరంగాలు:**
మంగళవారం, మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధి: మహబూబాబాద్ పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు బాబు జగ్జీవన్ రావ్ జంక్షన్ వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా మహబూబాబాద్ నుండి బయ్యారం వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా లారీని నడిపి స్కూల్ బస్సును వెనుకభాగంలో ఢిక్కొట్టినాడు, ఈ ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో 35 మంది పిల్లలు ఉన్నారు, ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు, స్కూల్ బస్సు డ్రైవర్ ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

## ప్రజలను సాధికారత వైపు మరలించాలి...

**కేసముద్రం ఎంపీడీవో క్రాంతి..**




**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,ఆగస్టు,26, తరంగాలు:**
ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి నిరక్షరాస్యుల సంఖ్యను గణనీయంగా తగ్గించి, ప్రజలను సాధికారతవైపు మరలించాలని కేసముద్రం ఎంపీడీవో క్రాంతి కోరారు. మంగళవారం కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు అండర్స్టాండింగ్ లైఫ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ ఏ సొసైటీ (యుఎల్ఎల్ఏ ఎస్) శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ..ఉల్లాస్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలుపరిచి 2027 వరకు నిరక్షరాస్యతను నిర్మూలించాలని కోరారు.

**నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి...**
ఎంఈఓ కాలేరు యాదగిరి..
నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అన్నారు. ఎంఈఓ కాలేరు యాదగిరి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, వయోజన విద్య ప్రాముఖ్యత అందులో ఉపాధ్యాయుల,వివోఏ ల భాగస్వామ్యం గూర్చి వివరించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో వాలంటరీ టీచర్లకు శిక్షణను సమర్థవంతంగా ఇచ్చి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బందెల రాజు, ఏపిఎం కృష్ణమూర్తి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీసీ లు, వివోఏ లు, సీఆర్పిలు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి ఉత్సవాలు



**పర్వతగిరి, తరంగాలు (ఆగస్టు 26):**
మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టితో చేసిన గణేష విగ్రహాలను పూజించి ముందస్తు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని, విద్యార్థులు ఈ నవరాత్రులను వృధా చేయకుండా భక్తి భావంతో పాటు చదువు పట్ల కూడా శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**పర్వతగిరి ఉన్నత పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయుడి నియామకం**
మండల కేంద్రంలోని జెడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి పాఠశాల మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా కందుకూరి నవీన్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా రావడం నా అదృష్టమని,ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని అన్నారు. ఇప్పటి వరకు ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన పాక రమేష్ బాబు మాట్లాడుతూ పదోన్నతిపై ప్రధానోపాధ్యయులుగా బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ కు ఉపాధ్యాయ బృందం తరపున స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పరశురాములు,శ్రీధర్,అశోక్ కుమార్, డాక్టర్ మడత భాస్కర్, పి అనిల్ కుమార్, డి రవికుమార్, బి తిరుపతి ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం..

## ఆర్ఎస్ఎస్ గీతాలాపనపై డీకే వివరణ




**న్యూఢిల్లీ-26ఆగస్ట్-తరంగాలు**

కర్ణాటక అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ అసెంబ్లీలో ఆర్ఎస్ఎస్ గీతం పాడటంపై పలువురు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. డీకే పార్టీ మారుతున్నారంటూ ఊహాగానాలు కూడా వినిపించాయి. ఈ వివాదంపై డీకే తాజాగా స్పందించారు. గాంధీ కుటుంబం తనకు దైవంతో సమానం అని చెప్పుకొచ్చారు. ఈ వివాదంపై క్షమాపణ చెప్పడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ గీతం పఠనంపై ఎవరినైనా బాధపెడితే క్షమాపణలు చెబుతానని.. కానీ దీన్ని రాజకీయంగా చూడటం సరికాదన్నారు. గాంధీ కుటుంబం పట్ల తన జీవితాంతం విధేయత, నిబద్ధత ఉంటుందని పేర్కొన్నారు. 'ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోకను విమర్శించడానికి నేను ఆర్ఎస్ఎస్ గీతాన్ని పఠించాను. అంతేకాని వారిని ప్రశంసించడానికి కాదు. ఎమ్మెల్యే కావడానికి ముందు 47 ఏళ్ల వయసులో నేను రాజకీయ శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశాను. కాంగ్రెస్, గాంధీ కుటుంబం, ఆర్ఎస్ఎస్, బీజేపీ, జనతాదళ్ (లౌకిక), కమ్యూనిస్టులు, ఇతర రాజకీయ పార్టీల చరిత్రను అధ్యయనం చేశాను. రాజకీయ ప్రయోజనాల కోసం నా మాటలను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు' అని డీకే మండిపడ్డారు.

# మయన్మార్‌ను మరోసారి కుదిపేసిన భూకంపం

**న్యూఢిల్లీ -26ఆగస్ట్-తరంగాలు**

మయన్మార్ లో మరోసారి భూకంపం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 25 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, దీని తీవ్రత తక్కువ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, ఈ ఏడాది మార్చిలో మయన్మార్‌ను అత్యంత శక్తిమంతమైన భూకంపం కుదిపేసిన విషయం



తెలిసిందే. మార్చి 28న మధ్యాహ్నం నిమిషాల వ్యవధిలోనే 7.7, 6.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రకంపనలకు రోడ్లు, వంతెనలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ విపత్తులో దాదాపు 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రెసెంట్ సొసైటీస్ ప్రకారం.. ఈ ప్రకృతి విపత్తు కారణంగా దాదాపు 200,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇక మధ్య మయన్మార్‌లోని కొన్ని ప్రాంతాలు ప్రతిరోజూ కుదుపులకు గురవుతున్నాయి. ఇక భారత్-మయన్మార్ సరిహద్దుల్లో నూ వరుస భూకంపాలు సంభవించాయి. జూన్ 10వ తేదీన 36 గంటల్లో ఏకంగా ఆరుసార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.8 నుంచి 4.5 మధ్య నమోదైంది. ఈ ప్రకంపనల ధాటికి ఈశాన్య రాష్ట్రాలు కూడా వణికిపోయాయి.

# చరిత్ర సృష్టించిన ఇండియన్ నేవీ.. ఒకేసారి రెండు యుద్ధనౌకల ప్రారంభం

**న్యూఢిల్లీ -26ఆగస్ట్-తరంగాలు**

ఒకేసారి రెండు దేశీయ యుద్ధనౌకలను ప్రారంభించి భారత నావికా దళం చరిత్ర సృష్టించింది. రెండు ప్రతిష్టాత్మక షిప్‌యార్డ్‌ల నుండి రెండు ప్రధాన యుద్ధనౌకలను ఒకేసారి ప్రారంభించడం ఇదే మొదటిసారి. దేశీయ నావికాదళానికి ఊతమిచ్చేలా రెండు నీలగిరి క్లాస్ యుద్ధనౌకలు ఐఎన్ఎస్ హిమగిరి, ఐఎన్ఎస్ ఉదయగిరిలను భారత నావికాదళం ప్రారంభించింది. ప్రాజెక్ట్ 17 ఆల్ఫా (పి-17ఎ)లో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో ఈ రెండు యుద్ధనౌకలను రూపొందించారు. మంగళవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ రెండు నౌకలు సముద్ర జలాల్లోకి ప్రవేశించాయి. ఐఎన్ఎస్ నీలగిరి అనే



యుద్ధనౌకను ఈ ఏడాది ప్రారంభంలో ప్రారంభించారు. ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా 75శాతం స్వదేశీ పరిజ్ఞానంతో హిమగిరి మరియు ఉదయగిరిలను రూపొందించారు. హిమగిరిని కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ మరియు ఇంజనీర్స్, ఉదయగిరిని ముంబయిలోని మజగాన్ డాక్ షిప్ బిల్డర్స్ నిర్మించాయి. ఇవి రెండు అభివృద్ధి చెందుతున్న భారతదేశ నౌక నిర్మాణ నైపుణ్యం మరియు ప్రధాన రక్షణ షిప్‌యార్డ్‌ల మధ్య సమన్వయాన్ని చూపుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వీటితో భారత్ ఇప్పుడు దేశీయంగా రూపొందించిన, పారిశ్రామిక-సాంకేతిక సామర్థ్యాన్ని, ప్రాంతీయ శక్తి సమతుల్యతను ప్రదర్శించే మూడు యుద్ధనౌకలను కలిగి ఉంది. ఉదయగిరి, హిమగిరి నౌకల నిర్మాణం, సాంకేతికత, ఆయుధం మరియు సెన్సార్ వ్యవస్థల్లో మెరుగుదలలను కలిగి ఉన్నాయని, పూర్తి స్థాయి సముద్ర కార్యకలాపాలను నిర్వహించగలవని ఒక ప్రకటనలో తెలిపింది. వీటి ప్రారంభంతో నావికా పోరాట సంసిద్ధత పెరుగుతుందని అధికారిక ప్రకటన పేర్కొంది.

## సుప్రీం ఆదేశాల ప్రకారం సిట్‌కు సహకరిస్తాం..

### క్లారిటీ ఇచ్చిన వంతారా



**న్యూఢిల్లీ -26ఆగస్ట్-తరంగాలు**

రిలయన్స్ ఫౌండేషన్‌కు చెందిన జంతుశాల వంతారా కీలక విషయాన్ని వెల్లడించింది. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ చేపట్టబోయే దర్యాప్తుకు సహకరించనున్నట్లు జంతు సంరక్షణ కేంద్రం వంతారా పేర్కొన్నది. దీనిపై ఆ సంస్థ ఓ ప్రకటన రిలీజ్ చేసింది. విదేశాల నుంచి కానీ, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి జంతువులను సంరక్షణా కేంద్రానికి తీసుకురావడంలో ఉల్లంఘనలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. జస్టిస్ పంకజ్ మిథల్, పీబీ వరాలేతో కూడిన ధర్మాసనం.. నలుగురు సభ్యుల సిట్‌ను ఏర్పాటు చేసింది. మాజీ జడ్జీ జే చలమేశ్వర్ ఆ సిట్ బృందానికి అధిపతిగా ఉండనున్నారు. జామ్‌నగర్‌లో ఉన్న జంతుశాల వంతారాపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తు చేసేందుకు ఆ సిట్ బృందానికి ఆదేశాలు ఇచ్చారు. మహాదేవి ఏనుగు కేసులో దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేశారు.

# 3,030 ఆకలి చావులు

**న్యూఢిల్లీ-26ఆగస్ట్-తరంగాలు**



ఇజ్రాయిల్ దాడులు, ఆహార నిషేధం వల్ల గాజాలో దుర్భర పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఆకలితో మరణించిన వారి సంఖ్య 3,030కి చేరగా, ఇందులో 117 మంది చిన్నారులు ఉన్నారు. నాజర్ ఆసుపత్రిపై జరిగిన దాడిలో ఐదుగురు జర్నలిస్టులు మరణించడంతో ప్రపంచ దేశాలు ఇజ్రాయిల్ చర్యను ఖండించాయి. ఆహారం కోసం వెళ్లిన 17 మంది సహా 75 మంది మృతి చెందారు. కాగా, జెరూసలేంలో బందీలను విడిపించాలని, కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజలు నిరసనలు చేపట్టారు.

# శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేకు బెయిల్



**కొలంబో -26ఆగస్ట్-తరంగాలు**

శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘేకు శ్రీలంక కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. కోర్టు వెలుపల ఆందోళనల నేపథ్యంలో భారీ భద్రత మధ్య కొలంబో నేషనల్ హాస్పిటల్ నుండి రణిల్ వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. కొలంబో ఫోర్ట్ మెజిస్ట్రేట్ నిలుపులి లంకపుర జూమ్ మీటింగ్ ద్వారా విచారణ చేపట్టారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం కేసులో ఈ నెల 22న (శుక్రవారం) పోలీసుల నేర దర్యాప్తు విభాగం (సిఐడి) రణిల్ విక్రమ్ సింఘేను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కొలంబో ఫోర్ట్ మెజిస్ట్రేట్ కోర్టు ఆయనకు ఆగస్ట్ 26 వరకు రిమాండ్ విధించింది. అదే రోజు అర్ధరాత్రి మెయిన్ మ్యాగజైన్ రిమాండ్ జైలుకు తరలించారు. డీహైడ్రేషన్ కారణంగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో నేషనల్ హాస్పిటల్ ఐసియుకు తరలించారు. 2023లో తన భార్య మైత్రీ యూనివర్శిటీ స్నాతకోత్సవానికి హాజరవడం కోసం యుకె పర్యటన నిమిత్తం రూ.48 లక్షలకు పైగా (ఎల్‌కెఆర్ 16.6 మిలియన్) ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశాడని విక్రమ్ సింఘేపై ఆరోపణలు ఉన్నాయి. అయితే శ్రీలంక అధ్యక్షుడిగా తనకు ఆహ్వానం ఉన్నందున ఇది అధికారిక పర్యటన అని విక్రమ్ సింఘే ఆరోపణలను తిరస్కరించారు.

# బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ సన్నాహాలు

**న్యూఢిల్లీ -26ఆగస్ట్-తరంగాలు**

బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపికకు ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో అధ్యక్షుడి ఎన్నిక ఆలస్యమైంది. కాబట్టి బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది. ఆ మేరకు త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే పార్టీ అగ్రనాయకుల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక తర్వాత నూతన సారథి ఎంపికపై బీజేపీ వేగం పెంచనుందని, ఈ ఎంపికకు సంబంధించి ఇప్పటికే కొంతమంది వ్యక్తుల పేర్లను పార్టీ అధినేతలు




పరిశీలించినట్లు సమాచారం. ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు వినిపించాయి. బీజేపీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి సామాజిక సమీకరణాలను కాకుండా పార్టీని బలోపేతం చేయగలిగే నాయకుడిని ఎన్నుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019 నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. బీజేపీ నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే 50 శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికి ముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ హర్యానా, జార?ండ్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం జరిగింది.

# త్రివిధ దళాల సహకారంతోనే సుదర్శన చక్ర ప్రాజెక్టు సాధ్యం

### - సీడీఎస్ అనిల్ చౌహాన్

**భోపాల్:--26ఆగస్ట్-తరంగాలు**





సుదర్శన చక్ర వైమానిక రక్షణ వ్యవస్థ ఏర్పాటు అంశంపై త్రివిధ దళాధిపతి అనిల్ చౌహాన్ మాట్లాడారు. మధ్యప్రదేశ్‌లోని ఆర్మీ వార్ కాలేజీలో రణ్ సంవాద్ అనే అంశంపై జరిగిన కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. సుదర్శన చక్ర రక్షణ వ్యవస్థను రూపొందించేందుకు త్రివిధ దళాల సహకారం అవసరం ఉంటుందన్నారు. త్రివిధ దళాల మిలిటరీ సర్వీసులను బలోపేతం చేయాల్సి ఉంటుందన్నారు. మిస్సైళ్లు, నిఘా వ్యవస్థలను బలోపేతం చేస్తేనే.. శత్రుదుర్భేద్యమైన వ్యూహాత్మక రక్షణ వ్యవస్థ రూపొందించడం వీలు అవుతుందని సీడీఎస్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. ఇజ్రాయిల్‌కు చెందిన రక్షణ వ్యవస్థ ఐరన్ డోమ్ తరహాలోనే సుదర్శన చక్ర తయారు చేస్తున్నట్లు చెప్పారు. అన్ని రకాల వాతావరణాల్లో పనిచేసే రీతిలో సుదర్శన చక్ర ఉంటుందన్నారు. సమర్థవంతంగా మిస్సైళ్లను అడ్డుకుంటుందన్నారు. యుద్ధంపై సాంకేతికత ప్రభావం అన్న థీమ్‌పై సీడీఎస్ కీలక ఉపన్యాసం చేశారు. భవిష్యత్తులో జరగబోయే యుద్ధాలకు సరిహద్దులు ఉండవన్నారు. అన్ని డోమెయిన్ల మధ్య సంయుక్త స్పందన అవసరం అన్నారు. సంయుక్తంగా అన్ని రంగాల్లో శిక్షణ పొందాలన్నారు. ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచుకోవాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్, క్వాంటమ్ విధానాలకు పెద్ద పీట వేయాల్సి వస్తుందన్నారు.

# జమ్మూలో దారుణం..ఐదుగురు మృతి

**హైదరాబాద్:-26ఆగస్ట్-తరంగాలు**

జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఐదుగురు మృతి చెందగా, మరో 10 తీవ్రంగా గాయపడ్డారు. అధ్వారీలోని ఇంద్రప్రస్థ భోజనాలయ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వెంటనే స్పందించిన అధికారులు సహాయక చర్యలు చేపట్టి, ప్రఖ్యాత వైష్ణోదేవి యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. అంతేకాకుండా దోడా జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ఓ ఇల్లు కూలిపోవడంతో





ఇద్దరు మరణించగా, ఆకస్మిక వరదల్లో చిక్కుకుని మరో ఇద్దరు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ జిల్లాలో మేఘ విస్ఫోటనం (క్లౌడ్‌బరస్ట్) కూడా సంభవించినట్లు సమాచారం. నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలు, కొండచరియల కారణంగా దోడా, కిష్త్వార్ జిల్లాలను కలిపే జాతీయ రహదారి-244 కొంత భాగం కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించేందుకు శ్రీనగర్ నుంచి జమ్మూకు సీఎం ఒమర్ అబ్దుల్లా బయలుదేరారు. అత్యవసర పునరుద్ధరణ పనుల కోసం జిల్లా కలెక్టర్లకు అదనపు నిధులు విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

# బిజినెస్

## ట్రంప్ టారిఫ్ ఆందోళనలు.. భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్ ఎగుమతి చేసే వస్తువులపై అమెరికా అదనపు సుంకాలు బుధవారం నుంచి అమలు కానున్నాయి. ఇప్పటికే 25శాతం సుంకాలు అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకాలు విధించగా.. బుధవారం (ఆగస్టు 27 నుంచి ) 50శాతానికి చేరనున్నాయి. ఈ క్రమంలో సుంకాల ఆందోళనల నేపథ్యంలో మార్కెట్లు ఒకశాతానికిపైగా పడిపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,377.39 వద్ద నష్టాల్లో మొదలైంది. సుంకాల ఆందోళన నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడేలో 81,450.28 పాయింట్ల గరిష్టాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,685.98 పాయింట్లకు పడిపోయింది. చివరకు 849.37 పాయింట్ల నష్టంతో 80,786.54 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 255.70 పాయింట్లు తగ్గి 24,712.05 వద్ద స్థిరపడింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి 13 పైసలు తగ్గి 87.69 వద్ద ముగిసింది. మార్కెట్లు దాదాపు 1,167 షేర్లు లాభపడగా.. 2,751 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్ నష్టపోగా.. ఐషర్ మోటార్స్, హెచ్‌యూఎల్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటీసీ లాభాల్లో ముగిశాయి. ఎఫ్‌ఎంసీజీ మినహా మిగతా అన్నిరంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ, టెలికాం ఒకటి నుంచి రెండుశాతం వరకు తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.3శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం తగ్గాయి.

## మళ్లీ పెరిగిన బంగారం ధర.. వెండి ఒకే రోజు రూ.3వేలు జంప్..!


బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా బలమైన ట్రెండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మంగళవారం 24 క్యారెట్ల పసిడి ధర రూ.600 పెరిగి.. తులం ధర రూ.1,00,770కి చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 పెరిగి తులం ధర రూ.1,00,400కి చేరుకుంది. మరో వైపు వెండి రూ.3వేలు పెరిగి.. తులం ధర రూ.1,18,000కి పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లిసా కుక్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలగించడం ప్రభావం చూపిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. పెట్టుబడిదారులు సాంప్రదాయ సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపడంతో బంగారం ధరలు పెరిగాయి. ఈ నిర్ణయం సెంట్రల్ బ్యాంకు స్వతంత్రపై ఆందోళనలు రేకెత్తించింది. అలాగే, ట్రంప్ చర్యలు వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడానికి ఫెడ్ నాయకత్వంపై అదనపు ఒత్తిడిని తీసుకువచ్చారు. ఇది బంగారానికి



ప్రయోజనం చేకూర్చే చర్యగా సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం 0.37 శాతం పెరిగి ఔన్స్‌కు 3,378.37 డాలర్లకు ఎగిసింది. మరోవైపు, స్పాట్ సిల్వర్ 0.21 శాతం తగ్గి ఔన్స్‌కు 38.48కి చేరుకుంది. అధ్యక్షుడు ట్రంప్ ఫెడ్ గవర్నర్ లిసా కుక్‌ను తొలగించిన తర్వాత యూఎస్ సెంట్రల్ బ్యాంక్ స్వతంత్రపై ఆందోళనల మధ్య డాలర్ మళ్లీ బలహీనపడడంతో స్పాట్ గోల్డ్ పెరిగిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలపై అనిశ్చితి సైతం పెరుగుదలకు కారణమని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ఆగస్టు 27 నుంచి భారతదేశంపై అదనంగా 25 శాతం సుంకం విధించాలన్న ట్రంప్ చర్యలు.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు శాంతి చర్చలలో ఏదైనా అర్ధవంతమైన పురోగతిపై వ్యాపారులను సందిగ్ధంలో పడేస్తున్నాయి. మరో వైపు సెంట్రల్ బ్యాంకులు తమ బంగారం నిల్వలు పెంచుకుంటున్నాయి. ముఖ్యంగా చైనా, టర్కీ, బంగారు నిల్వలను భారీగా కొనుగోళ్లు చేయడంతో మార్కెట్‌లో ఊపు వస్తుందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే 22 క్యారెట్ల పసిడి రూ.93,550 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,02,060 పలుకుతున్నది. వెండి కిలోకు రూ.1.30లక్షలుగా ఉంది.

## జీఎస్టీ సంస్కరణలతో ఫార్మాకు ఊపు. రెడ్డీస్ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి

న్యూఢిల్లీ, ఆగస్టు 26: జీఎస్టీ సంస్కరణలత ప్రస్తుతం ఫార్మా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరిస్తుందని, ఔషధ పరిశ్రమకు హేతుబద్ధమైన, పరిశ్రమకు అనుకూలమైన పన్ను చట్టాన్ని తీసుకురావడంలో సహాయపడుతుందని రెడ్డీస్ ఫార్మా ఆశాభావం వ్యక్తం చేసింది. చాలాకాలంగా ఔషధ రంగం నిర్మాణాత్మక సవాళ్లను ఎదుర్కొంటున్నదని, వీటిలో అధిక జీఎస్టీ, విలోమ సుంకాలు కూడా ఉన్నాయని, ఇవి దేశీయ తయారీ ఖర్చు సామర్థ్యాన్ని,




ఔషధాలపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతాయని డాక్టర్ రెడ్డీస్ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ జీఎస్టీ సంస్కరణలపై ఆశావాదంగా ఉన్నట్టు, పన్నులు హేతుబద్ధీకరించడం, పారిశ్రామిక స్నేహపూర్వక నిర్ణయాలతో ప్రతీ పౌరుడికి అవసరమైన మందులు చౌకగా లభించనున్నాయని, దీంతో దేశీయ ఔషధ రంగం ప్రపంచంలో పోటీతత్వం పెంచడంతోపాటు ఆవిష్కరణ సామర్థ్యాన్ని కూడా పెంచుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

# స్పోర్ట్స్

## దూకుడులో విరాట్ కోహ్లీనే ఆదర్శం.. ఇంగ్లండ్ సిరీస్ ప్రదర్శనపై సిరాజ్ కామెంట్స్

హైదరాబాద్


ఇటీవలే ముగిసిన ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ ఆ టూర్‌లో మరో టెస్టు అయినా ఆడేవాడినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దూకుడులో తనకు విరాట్ కోహ్లీనే ఆదర్శమని మియాభాయ్ చెప్పుకొచ్చాడు. ఐదు మ్యాచ్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సిరాజ్.. ఒక్క టెస్టు కూడా మిస్ కాకుండా ఏకంగా 185.3 ఓవర్లు వేసి 23 వికెట్లు పడగొట్టి సిరీస్‌లో అత్యధిక వికెట్ల వీరుడిగా ఉన్న విషయం విదితమే. ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిరాజ్ మాట్లాడుతూ.. 'ఇంగ్లండ్‌లో మరో టెస్టు అయినా ఆడేవాడిని. అందులో సందేహమే లేదు. టెస్టు క్రికెట్ అంటే నాకు చాలా ఇష్టం. ఆ ఫార్మాట్ కోసం ఏమైనా చేస్తా. ఒక



క్రికెటర్‌లోని సమర్థతకు టెస్టు క్రికెట్ అసలైన పరీక్ష. జీవితంలో మాదిరిగానే టెస్టుల్లోనూ మరో అవకాశం ఉంటుంది. ఒక ఇన్నింగ్స్‌లో చెత్త స్పెల్ వేసినా దాన్ని మరో ఇన్నింగ్స్‌లో సరిదిద్దుకోవచ్చు. కోహ్లీ నుంచే పోరాటపటిమ నేర్చుకున్నాను. ప్రత్యర్థులను మైదానంలో శత్రువులుగా, బయట స్నేహితులుగా చూడటం అతని నుంచే అలవర్చుకున్నా' అని అన్నాడు. ఇంగ్లండ్ టూర్‌లో అలసట లేకుండా ఆడటంపై సిరాజ్ స్పందిస్తూ.. 'నిజంగా చెప్పాలంటే ఆ సీక్రెట్ ఏంటో నాక్కూడా తెలియదు. కానీ దేశం కోసం ఆడుతున్నప్పుడు మన దేహం గురించి ఆలోచించాల్సిన పన్లేదు. నాలాంటివారికి చిన్నప్పట్నుంచీ దేశం తరఫున ఆడాలని బలమైన కోరిక ఉంటుంది. అలాంటి అవకాశమొచ్చినప్పుడు దానిని రెండు చేతులా ఒడిసిపట్టుకోవాలి' అని తెలిపాడు.

## ఆర్‌సీబీ ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్..

ఆ ఇద్దరిని రిలీజ్ చేయనున్న బెంగళూరు.. ఎందుకంటే?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 (IPL 2025) ఛాంపియన్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) వచ్చే సీజన్‌కు ముందు తమ ఆటగాళ్లలో చాలా మందిని నిలుపుకోవడం ఖాయం. అయితే, (RCB) ఇద్దరు ఆటగాళ్లను నిలుపుకోలేకపోతుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్రత్యామ్నాయంగా వచ్చే ఆటగాళ్లను తదుపరి సీజన్ కోసం నిలుపుకోవచ్చు. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన ఆటగాళ్లను జట్టులో నిలుపుకోలేరు. ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను తీసుకువచ్చింది. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ ముప్పు కారణంగా ఐపీఎల్ 2025 కొన్ని వారాల పాటు వాయిదా పడింది. ఫలితంగా, జాకబ్ బెథెల్, లుంగి న్గిడి ఫైనల్ మ్యాచ్‌లకు అందుబాటులో లేరు. ఇంతలో, ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసింది. ముజ్జరబాని: ఐపీఎల్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో ఆర్‌సీబీ తరపున ఆడిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజ్జరబానీని కూడా జట్టు నుంచి తొలగించనున్నారు. ఎందుకంటే, ముజ్జరబానీని తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. అతన్ని నిలుపుకోలేరు. టిమ్ సీఫెర్ట్: స్వదేశానికి తిరిగి వచ్చిన జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్‌ను ఆర్‌సీబీ ఎంపిక చేసింది. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన సీఫెర్ట్‌ను జట్టులో నిలుపుకోలేరు. అందువల్ల, ఆర్‌సీబీ వచ్చే సీజన్‌కు బ్లెస్సింగ్ ముజారబాని, టిమ్ సీఫెర్ట్‌లను నిలుపుకోలేకపోతుంది.


## సింధు, ప్రణయ్ శుభారంభం.. బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్స్

పారిస్

భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్ ప్రతిష్టాత్మక బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో శుభారంభం చేశారు. మంగళవారం ఇక్కడ జరిగిన మహిళల, పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ విఘ్నాన్ని ఈ ఇద్దరూ విజయవంతంగా అధిగమించి రెండో రౌండ్‌కు చేరారు. మాజీ చాంపియన్ సింధు తొలి రౌండ్‌లో 23-21, 21-6తో ప్రపంచ 69వ ర్యాంకర్, బల్గేరియాకు చెందిన కలొయన నల్బంటొవను చిత్తుచేసింది. ఆరంభంలో 0-4తో వెనుకబడ్డ సింధు.. మొదటి విరామం తర్వాత పుంజుకుంది. కోర్టులో కుదురుకున్నాక ఆమె వరుస స్మాష్‌లతో పాటు తన ట్రేడ్‌మార్క్ క్రాస్ కోర్టు విన్నర్స్‌తో ఆధిక్యం దిశగా సాగింది. గేమ్ 19-20 వద్ద ఉండగా బల్గేరియా అమ్మాయికి రెండుసార్లు గేమ్ పాయింట్ లభించినా వాటిని ఆమె సద్వినియోగం చేసుకోలేకపోయింది. అదే సమయంలో ప్రత్యర్థి బలహీనతను ఆసరాగా చేసుకున్న సింధు.. గేమ్‌ను గెలుచుకుంది. ఇక రెండో గేమ్‌లో అయితే పోరు



ఏకపక్షమే. సింధు వరుస పాయింట్లతో కలొయనను మట్టికరిపించి రెండో రౌండ్‌కు ముందంజ వేసింది. పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్.. 21-18, 21-15తో జోకిమ్ ఓల్డార్ఫ్ (ఫిన్‌లాండ్)పై అలవోక విజయం సాధించాడు. 47 నిమిషాల్లోనే ముగిసిన పోరులో ప్రణయ్.. ఆరంభం నుంచే తనదైన ఆధిక్యాన్ని ప్రదర్శించి వరుస గేమ్‌లను సొంతం చేసుకుని మ్యాచ్‌ను ముగించాడు.




# విడుదల వాయిదా పడిన రవితేజ 'మాస్ జాతర'..

## అధికారికంగా ప్రకటించిన మేకర్స్

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రయూనిట్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకొని కారణాల వలన ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్‌వేదికగా ప్రకటించింది.నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన 'మాస్ జాతర' చిత్రం వాయిదా పడినట్లు తెలిపింది. పరిశ్రమలోని సమ్మెలు, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా పనులు ఇంకా పూర్తి కాలేదని.. ఈ సినిమా పూర్తయ్యాక భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల చేస్తామని చిత్రబృందం తెలిపింది.. అలాగే అతి త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది. సినిమా ఆలస్యమైనా, ప్రేక్షకులకు పూర్తిస్థాయిలో వినోదం అందించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రంలో రవితేజ రైల్వే పోలీస్‌గా కనిపించబోతున్నాడు.

# దానిలోనూ నా టాలెంట్ ఏంటో చూపిస్తా..

### - మరోసారి హెడ్ లైన్స్‌లో సమంత..

సమంత తెలుగులో సినిమాలు చేయక చాలా రోజులైపోయింది.. ఈమె ఎప్పుడెప్పుడు రీ ఎంట్రీ ఇస్తుందా అని వేచి చూస్తున్నారు ఫ్యాన్స్ కూడా. కానీ సరైన కథ దొరికితే గానీ మళ్లీ నటించను.. ఇప్పటికిప్పుడు పిచ్చి కథల్లో చేసే ఉద్దేశం తనకు లేదని కుండ బద్ధల కొట్టారు స్యామ్.విజయ్ దేవరకొండ ఖుషి తర్వాత ఈమె మళ్లీ తెలుగులో కనబడలేదు. సినిమాలు చేసినా చేయకపోయినా నిత్యం ఏదో ఓ వార్తతో న్యూస్‌లో అయితే ఉంటారు సమంత. ఇప్పుడు కూడా ఇదే జరుగుతుంది.మొన్నామధ్య నిర్మాతగా మారారు స్యామ్. ట్రలాలా ప్రొడక్షన్ మొదలుపెట్టి శుభం అంటూ సినిమా నిర్మించారు.. అది బాగానే ఆడింది కూడా.. మా ఇంటి బంగారం అంటూ త్వరలోనే మరో సినిమాతో రానున్నారు ఈ బ్యూటీ.తెలుగులో రీ ఎంట్రీ కోసం చాలా కాలంగా వేచి చూస్తున్నారు సమంత. కానీ సరైన స్క్రిప్ట్ రావట్లేదు.. రెమ్యునరేషన్ కోసమే సినిమాలు చేసే స్థాయి తానెప్పుడో దాటేసానని.. ఇప్పుడేదైనా సినిమా చేస్తే కనీసం ఆడియన్స్ తనని గుర్తు పెట్టుకోవాలి అంటున్నారు సమంత. ఈ క్రమంలోనే ఈమె నటిగా కాకుండా.. డైరెక్టర్‌గా మారే ఆలోచన చేస్తున్నారిప్పుడు.కొన్నాళు గా ఖాళీగానే ఉన్న సమంత.. ఈ గ్యాప్‌లో ఓ కథ సిద్ధం చేసారని తెలుస్తుంది. కొత్త వాళ్లతో సొంత నిర్మాణంలోనే సినిమాను తెరకెక్కించే ప్రయత్నాలు చేస్తున్నారు ఈ బ్యూటీ. అన్నీ కుదిర్తే త్వరలోనే సినిమా సెట్స్‌పైకి తెచ్చి.. 2026లో విడుదల చేయాలని చూస్తున్నారు. మరి నటిగా, నిర్మాతగా సక్సెస్ అయిన సమంత.. దర్శకురాలిగా ఏం చేస్తారనేది చూడాలి.



# క్యూట్ స్టైల్‌తో కవ్విస్తున్న కుర్ర భామ పాయల్ రాజ్ పుత్



పాయల్ రాజ్ పుత్.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. అయినా కూడా క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది.తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ వయ్యారి.. తొలి చిత్రంలో ఓ రేంజ్ రొమాంటిక్ సన్నివేశాల్లో కనిపించింది ఈ వయ్యారి భామ.ఫస్ట్ మూవీ హిట్టైనా ఆ తర్వాత మాత్రం వరుసగా నిరాశపరిచాయి.ఎన్టీఆర్: కథానాయకుడు, RDX లవ్, వెంకీమామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, మాయపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించింది. నటనపరంగా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డా కూడా హిట్స్ మాత్రం రాలేదు. వరుసగా సినిమాలు చేసినా కూడా..ఆర్ఎక్స్ 100, మంగళవారం సినిమాలు తప్ప మిగిలినవేవి హిట్ కాలేదు. తెలుగుతోపాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. కానీ అక్కడ సైతం నిరాశే ఎదురైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. క్యూట్ స్టైల్ తో క్రేజీ ఫోజులిచ్చింది పాయల్. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలు లేకపోయినా పాయల్ సోషల్ మీడియాలో అభిమానులకు ఎప్పుడూ టచ్ లో ఉంటుంది. ఈ చిన్నదానికి నుంచి సాలిడ్ హిట్ కోసం చూస్తున్నారు ఫ్యాన్స్.

# మా ఇంటి వీడియోలు సీక్రెట్‌గా తీస్తే ఊరుకోను

## అలియా భట్ వార్నింగ్



తన కొత్త ఇంటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంపై సీరియస్ అయ్యింది బాలీవుడ్ నటి ఆలియా భట్. ఈ విషయంపై తన అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఇలాంటి పనులు తమ గోపత్యకు భంగం కలిగించడమే కాకుండా.. భద్రత సమస్యలను సృష్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టింది.ఇటీవలే ఆలియాభట్ రణ్‌బీర్ కపూర్ జంట కలిసి ముంబైలో కొత్తగా ఒక ఇల్లు కట్టుకుంటుంది. ఈ ఇల్లు దాదాపు రూ.250 కోట్లతో నిర్మిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ భవనంకి సంబంధించిన వీడియోలు ఎవరో సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. దీంతో పలు న్యూస్ ఛానల్స్ కూడా ఆ విజువల్స్‌ని ప్రచురించాయి. అయితే ఈ విషయంపై సీరియస్ అయిన ఆలియా సోషల్ మీడియా వేదికగా స్పందించింది. ”ముంబై వంటి మహానగరంలో నివాసాలు చాలా దగ్గరిగా ఉండటం వలన ఒకరి ఇంటి నుంచి మరొకరి ఇంటిని చూడడం సహజమే. కానీ ఇలా ఉండడం వలన ప్రైవేట్ ఇళ్లను వీడియోలు తీసి ఆన్‌లైన్‌లో పెట్టే హక్కు ఎవరికీ లేదు. అనుమతి లేకుండా ఒకరి ప్రైవేట్ స్థలాలను వీడియోలు తీయడం అనేది కేవలం 'కంటెంట్' కాదు, అది ఒకరి గోప్యతను ఉల్లంఘించడమే అని ఆలియా భట్ తెలిపారు. అలాగే ఈ ఘటనపై ఆలియా తన భాదను వ్యక్తం చేస్తూ.. మీడియా సంస్థలకు, తన అభిమానులకు ఒక విజ్ఞప్తి చేసింది. మీ ఇంటిలోపల నుంచి వీడియోలు తీసి మీకు తెలియకుండా బయటపెడితే మీరు ఒప్పుకుంటారా? మనలో ఎవరూ ఒప్పుకోరు కదా అంటూ ఆలియా అభిమానులను ప్రశ్నించింది. అలాగే తన ఇంటి వీడియోలు ఫోటోలు ఆన్‌లైన్‌లో కనిపిస్తే దయచేసి వాటిని ఫార్వార్డ్ చేయొద్దని, షేర్ చేయొద్దని అభిమానులను కోరింది. మరోవైపు తన ఇంటి వీడియోలను ప్రచూరించిన మీడియా సంస్థలు వెంటనే వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేసింది.

# దిల్ రాజు చేతికి పవన్ కళ్యాణ్ 'ఓజీ' రైట్స్?




హరిహర వీరమల్లు లాంటి డిజాస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). ఈ సినిమాకు రన్ రాజా రన్, సాహెూ చిత్రాలతో స్టార్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తున్నాడు. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుంది. అయితే ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రయూనిట్. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమా రైట్స్‌కి భారీ డిమాండ్ ఏర్పడగా.. ఓజీ నైజాం హక్కులను ప్రముఖ నిర్మాత దిల్ రాజు సొంతం చేసుకున్నారని తెలుస్తుంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ మూవీ డీల్ రూ. 46 కోట్లకు పలికినట్లు తెలుస్తోంది. ఇది నిజమైతే, నైజాం ఏరియాలో ఇది రికార్డు స్థాయి ధర అని చెప్పవచ్చు. అయితే, ఈ డీల్ గురించి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. కాగా, ఈ సినిమా థియేట్రికల్ హక్కుల కోసం దిల్ రాజుతో పాటు మరికొందరు నిర్మాతలు కూడా పోటీ పడినట్లు సమాచారం.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**